18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 24 ఫిబ్రవరి 2025 | పేజీలు 9



## సూర్యప్రభ వాహనంపై శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లు ఊరేగింపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆదివారం స్వామి అమ్మవార్లు సూర్యప్రభ వాహనాలపై స్వామి అమ్మవార్లు పురవీధుల్లో ఊరేగింపు జరిగింది. భక్తులు స్వామి అమ్మ వార్లని దర్శించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, వేదపండితులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి సాదర స్వాగతం



వివాహ వేడుకలో పాల్గొన్న ముఖ్యమంత్రి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆదివారం ఉదయం తూకివాకం సమీపంలోని ఆర్విఆర్ కళ్యాణం మండపంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొనుటకు ఉ.1135 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి సాదర స్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో డీఐజీ షిమోషి బాజ్పాయ్, జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, పలమనేరు, చంద్రగిరి, సత్యవేడు, నగరి, గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యేలు అమర్నాథ్ రెడ్డి, పులివర్తి వెంకటముని ప్రసాద్ (నాని), కోనేటి ఆదిమూలం, భాను ప్రకాష్, డా.వి.యం థామస్, టీటీడీ బోర్డు సభ్యులు శాంతారాం, శ్రీకాళహస్తి ఆర్డిఓ



మిగతా 8లో

వరుస దొంగతనాలతో భయపడుతున్న పట్టణవాసులు

తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దోపిడీ

# నాయుడుపేటలో దొంగలు బాబోయ్ దొంగలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఎప్పుడు వస్తారో, ఎటు నుంచి వస్తారో తెలియదు. తాళమేసిన ఇంటిని ఎలా కొల్లగొడుతున్నారో అర్థం కాదు. సినిమా రేంజ్లో ప్లాన్ చేసి అందినకాడికి దోచుకుంటున్నారు దొంగలు. నాయుడుపేటలో ఇటీవల వరుసగా దొంగతనాలు పెరుగుతుండటంతో ప్రజలుబెంబేలెత్తిపోతున్నారు. దొంగతనాలముఠా దిగిందేమోనన్న సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. వరుస దొంగతనాలు జనం కంటిమీదకునుకులేకుండా చేస్తున్నాయి. నాయుడుపేటలో దోపిడీ దొంగలు రెచ్చి పోతున్నారు. పగలు రాత్రి తేడా లేదుతాళం వేసి ఎటైనా బయటకు వెళ్లారా అంతే సంగతులు. ఆ ఇంటికి కన్నం వేసేస్తున్నారు. వారంరోజుల్లో కొన్ని చోట్ల వరుస దొంగతనాలు జరిగాయంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వరస దొంగతనాలతో పట్టణ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వరుస దొంగతనాలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిందితుల వేటలో పోలీసులు ఉండగానే కొత్త చోరీ ఘటనలు ప్రజలను భయపెడుతున్నాయి. నాయుడుపేట శివారు ప్రాంతాల్లో దొంగతనాలు ఎక్కువగా ఉన్నాయి. తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా తాళాలు

మిగతా 2లో

## ప్రశాంతంగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు

పట్టణంలోని పలు గ్రూప్2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆదివారం జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుండి 12.30 గంటల వరకు మధ్యాహ్నం 3.00 నుండి 5:30 గంటల వరకు రెండు సెషన్ల లో ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహణ జరిగిందనీ, తిరుపతిలో నిర్వహించిన 13 పరీక్షా కేంద్రాలలో ఈపరీక్షలకు 5801 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఉదయం పేపర్-1 పరీక్షకు 5055 మంది హాజరు కాగా 87.14 శాతంగా, మధ్యాహ్నం పేపర్ 2 పరీక్షకు 5046 మంది హాజరు కాగా 86.99 శాతం మంది పరీక్షకు

మిగతా 2లో

## మానవాలిలో ఆగని మట్టి తవ్వకాలు

మనవాలి చెరువు నుంచి యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకం

పట్టించుకోని మైనింగ్, మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని మనవాలి చెరువులో మట్టిని అక్రమంగా తవ్వకొని తరలిస్తున్నారు. చెరువులో మట్టిని అమ్ముకొని లక్షల్లో ఆదాయం సంపాదిస్తున్నారు. టిప్పర్లు, ట్రాక్టర్ల తో రాత్రుల్లో చెరువులను ఇష్టారాజ్యంగా తవ్వకుని, మట్టిని తొలుచుకొని పోతున్నారు. భూగర్భ వనరుల దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. కొందరు మట్టి, గ్రావెల్,అక్రమ తరలింపును ప్రధాన ఆర్థిక వనరుగా మార్చుకుంటున్నారు. ఇక్కడికి సమీపంలోనే మేనకూరు సెజ్ ఉండటంతో పారిశ్రామికవాడలోని పలు పరిశ్రమలోకి మట్టి, గ్రావెల్ అవసరం దృష్ట్యా ఈఅక్రమ తరలింపు నిత్యం సాగుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ పడితే అక్కడ ఇసుక, గ్రావెల్, మట్టి తరలింపు యథేచ్ఛగా కొనసాగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనూ అదే జరుగుతోంది. నీటిపారుదల, మైనింగ్ కళ్లుగప్పి అడ్డదారిలో అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు, చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## స్వర్ణరథంపై ఊరేగిన కల్యాణ శ్రీనివాసుడు

8లో



## చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు చేర్చాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు చేర్చవలసిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని వెదురుకుప్పం పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి పురుషోత్తం అన్నారు. ఆదివారం మండలంలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. పంచాయతీల్లో చెత్తను నిల్వ ఉంచరాదని, ప్రతిరోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు చేర్చాలని కోరారు.



పంచాయతీలో జరుగుతున్న చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి ఆయన సందర్శించారు. కార్యక్రమంలో జక్కిదన, గంటవారిపల్లి, నల్ల వెంగనపల్లి, పాత గుంట, మాంబేడు పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజిలేన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర డైరెక్టర్‌గా ముభారక్

**పలమనేరు, మేజర్ న్యూస్:** అవర్ విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర డైరెక్టర్ గా పోలీస్ రిలేషన్ షిప్ విభాగానికి సంభందించిన ప్రధాన పాత్ర పోషించడానికి (క్రైమ్ కంట్రోల్) పట్టణానికి చెందిన సయ్యద్ ముబారక్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ సత్య కన్నదాసన్ చెన్నైలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముబారక్‌కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్టేట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న నరేంద్ర గుప్తా ఆధ్వర్యంలో నియమించారు. ముబారక్ విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ రిలేషన్ షిప్ సెల్ డైరెక్టర్‌గా నియమించినందుకు జాతీయ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## బాలాజీకి కామాక్షి బాయి, నారాయణ రావు స్మారక సాహితీ పురస్కారం

**పలమనేరు, మేజర్ న్యూస్:** కవి రచయిత విమర్శకుడు పెద్ద పంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజి కామాక్షి బాయి,నారాయణ రావు స్మారక సాహితీ పురస్కారాన్ని అందుకు న్నారు. చిత్తూరు జిల్లా రచయితల సంఘం ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం వారు ఆదివారం సాయంత్రం చిత్తూరులో విజయం విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో పలమనేరు బాలాజీకి కామాక్షిబాయి, నారాయణరావు స్మారక సాహితీ పురస్కారాన్ని అవార్డు వ్యవస్థాపకులు ప్రముఖ రచయిత సి.ఎన్.చంద్రశేఖర్, చిత్తూరు జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్‌ఓ) కె.మోహన్ కుమార్ అందించారు. ప్రముఖ వైద్య నిపుణులు సాహితీ వేత్త కుప్పం రెడ్డమ్మ సాహిత్య అవార్డు వ్యవస్థాపకురాలు డాక్టర్ కె.రామలక్ష్మి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు జిల్లేళ్ళ బాలాజీ, డి.కె. చదువులబాబు, రచయితలు అరుణకుమారి, శ్రీనివాస పాల్గొన్నారు.



## మల్లప్ప కొండకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు

**కుప్పం, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా గుడుపల్లి మండలం పరిధిలోని మల్లప్ప కొండకు కుప్పం నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.మల్లప్ప కొండపై వెలసిన మల్లేశ్వర స్వామి దర్శనార్థం ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. శివరాత్రి రోజు భక్తుల రద్దీ ఎక్కువ ఉంటుంది. భక్తుల సౌకర్యార్థం కుప్పం నుండి మల్లప్ప కొండకు 15 ప్రత్యేక బస్సులను నడుపానున్నట్టు తెలిపారు. భక్తులు సౌకర్యరార్థం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



## కరాటే క్రీడాకారులకు బెల్ట్ ప్రదానం

**రేణిగుంట మేజర్‌న్యూస్:** నేషనల్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రేణిగుంట అకాడమిక్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆదివారం ఇనిస్ట్యూట్ నందు కరాటే బెల్టులను ప్రధానం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి లీడర్ కోలా ఆనంద కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బెల్టులను ప్రధానం చేశారు. వీరికి కరాటే విద్యార్థులు మరియు అకాడమిక్ ఫౌండర్ వారు, సెక్రటరీ కోచ్ కుమార్ ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. అనంతరం విద్యార్థులచే కరాటే ప్రదర్శనలను చూసి వారిని అభినందించారు. అకాడమిక్‌లో 44 మంది విద్యార్థులకు ఆరంజ్ గ్రీన్ బ్లాక్ బెల్ట్ ను ప్రధానం చేశారు. దుర్గాప్రసాద్‌కి బ్లాక్ బెల్ట్ నుప్రదానం చేశారు. కరాటే బెల్టును అందుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. అకాడమిక్ తరఫున కోలా ఆనంద్ కుమార్‌ను చైర్మన్‌గా అకాడమిక్ వారు కోరారు. వైస్ చైర్మన్‌గా ఎంజి రెడ్డిని నియమించారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ ఫౌండర్ అన్బుకరసి,వైస్ వినయ్, సెక్రటరీ కోచ్ కుమార్ 15వ వార్డు సభ్యులు, యువ నేత ఎంజీ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాజా రాయల్, కరేటే విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**నాయుడు పేట,మేజర్‌న్యూస్:** మండలంలోని మేనకూరుగ్రామ సమీపంలోని మామిడి కాలవలో ఆదివారం గుర్తుతెలియని మృతదేహన్ని స్థానికులు గుర్తించారు. ఈ మేరకు విఆర్‌ఓ శ్రీనివాసులు సమాచారం మేరకు సంఘటనా స్థలానికి అర్బన్ సీఐ బాబీ చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మేనకూరు సెజ్‌లోని పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగా లేక స్థానికుడా, హత్యలేక ఆత్మహత్య అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నాయుడుపేటలో దొంగలు బాబోయ్.. దొంగలు..

(మొదటిపేజీ తరువాయి)

వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని రాత్రి పూట దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోలీసులు రాత్రి పూట పెట్రోలింగ్ చేస్తున్న దొంగ తనాలు మాత్రం ఆగడంలేదు. పగలు,రాత్రి తేడా లేకుండా దొంగలు రెచ్చిపోతున్నారు.వరుస దొంగతనాలు జనం ఆందోళనకు గురవుతున్నారు. దోపిడీ దొంగలు రెచ్చిపోతున్నారు. ఇంటికి తాళం వేసి ఎద్దైనా ఊరికి వెళ్లి వచ్చే సరికి ఇంట్లో వస్తువులు దోపిడీకి గురవుతున్నాయి. ఇలా వరుస దొంగతనాలతో జనం ఊరెళ్లాలన్నా భయపడిపోతున్నారు. ఒకవైపు పోలీసులు హైవే పెట్రోలింగ్ నిర్వహిస్తున్నా దొంగతనాల సంఖ్య నానాటికీ పెరుగుతూనే ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పోలీసులు ఇప్పటికైనా నిఘాను కట్టుదిట్టం చేసి వరుస దొంగతనాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. పోలీసులు గస్తి పెంచాలని కోరుకుంటున్నారు. ఎవరు లేని ఇండ్లే టార్గెట్ చేస్తూ దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు.ఇప్పటికైనా పోలీసులు దోపిడీలకు అడ్డుకట్ట వేసే విధంగా దర్యాప్తు ముమ్మరం చేయాలని, దొంగలను పట్టుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కాలనీల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు, పోలీస్ పెట్రోలింగ్ ఎక్కువ సార్లు కాలనీల్లో నిర్వహించాలని నాయుడుపేట ప్రజలు కోరుతున్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

హాజరయ్యారని తెలిపారు. పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి బందోబస్తు నడుమ సంబంధిత పరీక్ష కేంద్రాలకు తరలించడం జరిగిందని, అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో





నిర్వహించామని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఉదయం పట్టణంలోని సదరు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలను పలు వాటిని ఆకస్మిక తనిఖీ చేసారు. ఏపీపిఎస్సి నిబంధనల మేరకు అన్ని విధాల పకడ్బందీ చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహించామని, అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వర్ధంతి

**కోట, మేజర్‌న్యూస్:** తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా తెలుగు గంగ జలాలు ఈ ప్రాంతానికి రావడానికి ప్రధాన కారకులైన దివంగత నేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థం ఆ పథకాని కి ఆయన పేరు నామకరణం చేయాలని బీజేపీ నాయకులు, సీనియర్ న్యాయవాది పెల్లేటి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. కోటలో మాజీ మంత్రి దివంగత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా ఆదివారం భారతీయ జనతాపార్టీ నేతలు ఘన నివాళ్ళు అర్పించారు. తిరుపతి జిల్లా కోట లోని నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి విగ్రహానికి బిజెపి నాయకులతో పాటు పలువురు నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పెల్లేటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చెన్నైకి వెళ్తున్న గంగ నీటిని గూడూరు, సూళ్లూరుపేట నియోజక వర్గాలకు రప్పించిన ఘనత ఒక్క శ్రీనివాసులరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ ప్రాంత రైతులు, ప్రజలు చిరకాలం ఆయనను గుర్తుంచుకునే విధంగా తెలుగు గంగకు శ్రీనివాసులరెడ్డి పేరు పెట్టాలన్నారు. నాడు ఆ మహనీయుడు చేపట్టిన అభివృద్ధి ఇంకా అలాగే ఉందని, ప్రస్తుత నాయకులకు అభివృద్ధి పట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డాక్టర్ సారంగం రమేష్ బాబు, తిరుపతి జిల్లా, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పోసిన వెంకయ్య గౌడ్, గునుపూడి నంద తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికలో ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేయండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం హెచ్‌డబ్ల్యు స్మశాన వాటిక, టీకేయం పేట హెచ్డబ్ల్యు స్మశాన వాటిక, రాజుల కండ్రిగ హెచ్‌డబ్ల్యు స్మశాన వాటిక.ఇందిరా కాలనీ హెచ్ డబ్ల్యు స్మశాన వాటిక, శుద్ధగుంట ఏఏడబ్ల్యూ స్మశాన వాటిక కోట చెరువు హెచ్ డబ్ల్యు స్మశాన వాటిక, పద్మ సరస్సు ఎస్టీ కాలనీ స్మశాన వాటిక. పాదిరి కుప్పం దళితవాడలో ఉన్న స్మశానాలను మండల తాసిల్దార్ స్మశాన ఆక్రమణకు గురైన వాటిని వెంటనే తొలగించి, స్మశాన వాటికలు అభివృద్ధి చేయటకు అంచ నాలు సిద్ధం చేయాలని, అడ్డంకులు లేకుండా చేసి, మండల ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ ఎస్టిమేషన్ రెడీ చేసి, కాంపౌండ్‌వాల్ నిర్మించాలని. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, రాయల దక్షిణ కోస్తా జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు , ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న. కార్వేటి నగరం మండల అధ్యక్షులు విజయ్, సింగిల్ విండో డైరెక్టర్ రాజేష్, టౌన్ కమిటీ అధ్యక్షులు ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు సూర్య నర్సింహులు జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన సంయుక్త కార్యదర్శి అన్నామలై, జనసైనికులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక వాయిదా

**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం కడా ఆధ్వర్యంలో సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను వాయిదా వేస్తున్నట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కుప్పం పట్టణం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరం నందు ప్రతి సోమవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కడా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల ఫిబ్రవరి 24వ తేదీన జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి నియోజక వర్గ ప్రజలు సహకరించాల్సిందిగా వారు కోరారు.

# పోటుపాళెం కూడలి వద్ద రోడ్డు ప్రమాదం

### యువకుడికి తీవ్ర గాయాలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** 16వ నంబర్ జాతీయ రహదారిపై పోటుపాళెం కూడలి వద్ద లారీ మోటార్ సైకలిస్ట్‌ను ఢీకొన్న ప్రమాదంలో చంద్ర తీవ్రంగా గాయడ్డాడు. ఆదివారం మధ్యాహ్నం గూడూరు మండలం పోటుపాళెం గ్రామానికి చంద్ర స్వగ్రామం నుంచి కూడలి వద్ద రహదారి క్రాస్ చేస్తున్న సమయంలో లారీ వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బాధితుడికి కుడి కాలుపై చక్రం ఎక్కడంతో తీవ్రగాయంమైంది. సంఘటన జరిగిన వెంటనే బాధితుడిని 108వాహనంలో నెల్లూరు తరలించారు. సంఘనా స్థలం చేరుకున్న గూడూరు రూరల్ పోలీసులు లారీ స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# లయిన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని, క్లబ్ సేవలను ఆదర్శనీయంగా తీసుకుంటామని జోన్ చైర్మన్ కె.ఆదిశేషారెడ్డి తెలిపారు. ఆదివారం లయిన్స్ క్లబ్ సేవ కార్యక్రమా లలో పాల్గొన్న ఆదిశేష రెడ్డి మాట్లాడు తూ జిల్లాలో సీనియర్ క్లబ్ అయినా గూడూరు లయన్స్ సేవలను కొని యాడారు. డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ డబ్బు శాశ్వతం కాదని సేవతోనే తృప్తి చెందగలుగుతామని తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు ఆర్ రవిచంద్ర అధ్యక్షతన జరిగిన పలు కార్యక్రమంలో భాగంగా సరస్వతి శిశుమందిర్‌లో పేదలకు సరుకులు, చీరలు దుప్పట్లు పంచడమే కాకుండా లయన్ రవిచంద్ర దాతృత్వంతో పేద మహిళలకు జీవన భృతి కొరకు బడ్డీ కొట్టు నిర్వహించుటకు సరుకులను అందించడం జరిగినది. లయన్ ఎం రాధాకృష్ణ దాతృత్వంతో సాయిరాం వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్న ప్రసాదం, క్లబ్ కార్యదర్శి శివయ్య దాతృత్వంతో వృద్ధాశ్రమమునకు మిక్సీ అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మల్లెమాల మురళి రెడ్డి, వాకాటి రామ్మోహన్, రూపేష్ రెడ్డి, మదన మేటి రమణయ్య, కళ్యాణ సాయి, బాలాజీ, సూళ్లూరుపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు, మహిళా మెంబర్లు హాజరైనారు.



# పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యానగర్‌లోని నేదురుపల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం సాంఘిక సంక్షేమ ప్రభుత్వ వసతి గృహాల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిం చుట కొరకై ప్రేరణ తరగతులు నిర్వహిం చారు. గూడూరు, సూళ్లూరుపేట సహాయ సంక్షేమ శాఖ అధికారుల పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సబ్జెక్టు టీచర్లు, పదవతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



# అంకమ్మ, పుల్లమ్మ తల్లులకు ప్రత్యేక పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని బ్రాహ్మణ కాలువ గ్రామ సమీపంలో వెలసియున్న అంకమ్మ, పుల్లమ్మ తల్లులకు ఆదివారం రిటైర్డ్ ఎంఈఓ వీరరాఘవులు నాయుడు ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వార్లకు వివిధ రకాల సుగంధ భరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకలు నిర్వహించారు. నూతన వస్త్రాలతో అమ్మవార్లను అలంకరించి, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.



# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం



### జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం చిత్తూరు నగరంలోని స్థానిక ఏఆర్ పోలీసు కార్యాలయం నందు ఉదయం 10:30 నుంచి నిర్వహించడం జరుగుతుందని, జిల్లా నలు మూలల నుంచి వచ్చే ఫిర్యాదిదారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తమ సమస్యలను తెలియజేసి పరిష్కారం పొంద వలసిందిగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు.

# భక్తులకు అండ... భూపతేశ్వర స్వామి కొండ

### శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం మూడురోజులు ఉత్సవాలు

### దేదీప్యమాన కాంతులతో విరాజల్లుతోన్న భూపతేశ్వర స్వామి తిప్ప



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని యాకసిరి తిప్పపై కొలువైన గౌరీ సమేత భూపతేశ్వర స్వామి కొండ భక్తులకు అండగా విరాజిల్లుతోంది. పరమ శివుడు లీలా విశేషాలకు వేదికగా నిలిచిన పరమపావన పుణ్య క్షేత్రం. ఎంతోమంది దేవతల రాకపోకలకు నిలయంగా, మరెంతో మంది మహర్షులు ఈ క్షేత్రంలోని అడుగడుగునా అణువణువు పవిత్రతను ఆవిష్కరిస్తూ వుంటుందని ప్రతీక. ఇక్కడి చల్లని గాలి సదాశివుడి శ్వాసలా తగులుతుంది. ఇక్కడి ప్రకృతి పరమ శివుడి సేవకుడిగా ఆహ్వానం పలుకుతూ వుంటుంది. అనేక మహిమలకు పుట్టినిల్లుగా అలరారుతోన్న ఈ క్షేత్రాన్ని దర్శించడంతో సమస్త దోషాలు తొలగిపోయి సకలశుభాలు కలుగుతాయని ప్రసిద్ధికెక్కింది. ఈ క్షేత్రాన్ని దర్శిస్తే ఎంతటి పుణ్యప్రదమో, ఇక్కడి స్వామిని దర్శించడం వలన శత్రువులపై విజయం కలుగుతుందన్న నమ్మకంతో ప్రతి ఆది, సోమవారాలలో పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామిని దర్శించుకుంటారు. మహా భారత కాలం నాటి ఘట్టాలకు సాక్ష్యంగా బకా సురుడు కొలువైన గుహ, గతంలో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన రాజుల కాలంలో ఏర్పాటైన పెద్దపెద్ద కొలనులు, బావులు రాచరికపు రాజస వైభవానికి సాక్ష్యాలుగా నేటికీ దర్శనమిస్తున్నాయి. ప్రతియేటా శివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

**మూడు రోజులు భక్తి శ్రద్ధలతో ఉత్సవాల నిర్వహణ...** ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో మూడు రోజులు పాటు మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 25వ తేదీ ఉదయం గణపతి పూజతో ప్రారంభమయ్యే ఉత్సవాలు అదేరోజు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. 26వ తేదీ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేకం, హారతి, కుంకుమార్చన, హెూమం చేపట్టి సాయంత్రం నాయుడుపేట మండలం జువ్వలపాలెం నుండి విచ్చేయనున్న గ్రామోత్సవానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి గౌరీ సమేత భూపతేశ్వర స్వామి ఉత్సవమూర్తులను నాలుగు మాడవీధుల్లో ఊరేగింపు అనంతరం కళ్యాణ మహోత్సవం,రాత్రి లింగోద్భవ కాల మహాన్యాన పూర్వక రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. 27న వసంతోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి. భక్తులు కోర్కెలు తీర్చి, కొంగు బంగారమై విరాజిల్లుతున్న గౌరీ సమేత భూపతేశ్వర స్వామి కొండ భక్తుల అండగా ప్రసిద్ధి పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలలో వేలాదిగా భక్తులు తరలివచ్చి, స్వామి వారిని దర్శించి,శివయ్య సేవలో తరించి,అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ భక్తబృందం కమిటీ సభ్యులు తెలిపారు.

# సుబ్బయ్య కాలనీలో ఖాళీ జాగా కనబడితే కబ్జానే

### న్యాయం చేయమని స్పందనలో కలెక్టర్‌కి అర్జి పెట్టినా ఫలితం శూన్యం

### ఇది అన్యాయమని ప్రశ్నిస్తే ఎదురు దాడులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామపంచాయతీ సుబ్బయ్య కాలనీలో ప్రభుత్వ భూమి గానీ,ప్రభుత్వ స్థలంగాని ఏదైనా బహుశా ఉండాదంటే ఒక్కన్నేసి వెంటనే ఆక్రమించేసి తదనంతరం రేకుల షెడ్లు నిర్మాణం చేస్తున్నారు ,ఎవరైనా ఈదేమని ప్రశ్నించి అడిగితే వారిపై దాడులు చేయడం మామూలుగా జరుగుతుంది,ఇక్కడ రోజురోజుకు అగాయిత్యాలు పెరిగిపోతున్నాయి ఉదాహరణకి 2012లో ఒక ప్రభుత్వ ఉద్యోగి కొంత స్థలాన్ని కొన్నాడు. ఆస్థలంలో 2017లో రెండు అంతస్తులు భవన నిర్మాణం చేశాడు ఇంటికి తూర్పు భాగాన స్థానిక ప్రజలకు అనుకూలంగా రోడ్డు మార్గం ఉండేది ఆ రోడ్డు మార్గాన్ని స్థానికులు ఆక్రమించి అందులో రేకుల షెడ్లు వేసి రోడ్డు కూడా మాదే అంటూ కరెంట్ మీటర్ సర్వీసు తీసుకొని సీసీ కెమరాలు అమర్చుకున్నారు ,ఇల్లు కట్టు కొన్న పాపానికి యజమాని మీరు దురాక్రమంగా రోడ్డు ను ఆక్రమించుకొన్నారు మా ఇంటికి డ్రైనేజీ కాలువ పోవడానికి దారి ఏది అనేసి వాళ్ళని గట్టిగా మాట్లాడితే వారిపై దాడులు చేస్తూ అసలు నిన్ను ఇక్కడ లేకుండా చేస్తాను అనే బెదిరింపులతో కొనసాగిస్తున్నారు చేసేది ఏమీ లేక ఆ ఇంటి యజమాని ఈ విషయంపై 2023 సంవత్సరం కలెక్టర్ కి అర్జీ పెట్టుకోగా దానిమీద రెవెన్యూ శాఖ ఏలాంటి స్పందన లేకుండా పోయింది, తర్వాత జనవరి 2025లో మరొక ప్రజా ఫిర్యాదుల వేదికలో మాకు న్యాయం చేయండని ఆ ఇంటి యజమాని కలెక్టర్‌కి అర్జీ పెట్టుకోగా దానిమీద స్పందన లేకుండా పోయింది. లక్షలు ఖర్చు పెట్టి భవన నిర్మాణం చేసుకొంటే ఆ భవనానికి డ్రైనేజీ కాలువ గాని తర్వాత ఇంట్లో నుంచి బయట రావడానికి దారి గాని ఏమాత్రం లేకుండా చేయడం దుర్మార్గపు చర్యగా భావిస్తూ యజమాని బోరుమని ఏడుస్తున్నాడు. ప్రజలు నడిచే వీధి మార్గాన్ని కూడా అక్కడ వారు కబ్జా చేయడం దారుణమని స్థానికులు కూడా వాపోతున్నారు ఇకనైనా అటు కలెక్టర్‌గాని ఇటు పంచాయతీ ఆఫీసర్లు గానీ దీనిపైన స్పందించి రోడ్డుకు అడ్డంగా వేసిన రేకుల షెడ్‌ని తొలగించి మాకు రోడ్డు మార్గాన్ని చూపించి తగు న్యాయం చేయాలని అక్కడి ప్రజలు ఆ ఇంటి యజమాని కోరుతున్నారు.

# సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గున్న సేవా భరోసా



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం 25 మంది నిరుపేద రెడ్డి బంధువులకు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి దాతృత్వంతో గున్నం సేవా ట్రస్ట్ భరోసా కార్యక్రమంలో భాగంగా నెలకు సరిపడా ఫల సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గున్ను సేవా ట్రస్ట్ ప్రతినిధి బత్తల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 25 మంది రెడ్డి బంధువులకు తమ సంస్థ తరఫున నెలకి సరిపడా పల సరుకులు అందజేయడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గూడూరు రెడ్డి సంఘానికి గుణం సేవా ట్రస్ట్ భరోసా కార్యక్రమం 25మందికి సహాయం అందించడం సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ అధినేత మధుసూదన్ రెడ్డి రెడ్డి ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. ప్రజేంద్ర రెడ్డి మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డి రాధమ్మల దాతృత్వంతో విద్య ఆరోగ్యము సంక్షేమం కోసం ఇటువంటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారి సేవ తత్పరతకు సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరినాథ్ రెడ్డి, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## – శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శ్రీకాళహస్తిలో జరుగుతున్నందు వలన శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి పలు సూచనలు. సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు విచ్చేయు భక్తులు తిరుపతి నుంచి వచ్చు బస్సులు ఏపీ సీడ్స్ సర్కిల్ వరకు మాత్రమే అనుమతించబడును . భక్తులు అక్కడి నుండి శ్రీకాళహస్తి దేవస్థానం వారు ఏర్పాటు చేయబడిన ఉచిత బస్సుల్లో దేవస్థానం వరకు వెళ్ల వచ్చును దేవస్థానం వారు ఏర్పాటు చేయబడిన ఉచిత బస్సులలో దేవస్థానం వరకు వెళ్లవచ్చును. తిరుపతి నుండి వచ్చే . టూరిస్ట్ బస్సులు ఏపీ సీడ్స్ నందుగల పార్కింగ్ స్థలంలో మాత్రమే పార్కింగ్ పార్కింగ్ చేయవలెను. ఇతర ఫోర్ వీలర్ వాహనములు, ఆటోలు. ద్విచక్ర వాహనములు మార్కెట్ యార్డ్ లో గల పార్కింగ్ స్థలంలో మాత్రమే పార్కింగ్ చేయవలెను. నాయుడుపేట, చెన్నై, తడ బి.యన్. కండ్రిగ. పిచ్చాటూరు వైపు నుంచి శ్రీకాళహస్తికి వచ్చు వాహనములు శ్రీకాళహస్తి టౌన్ లో ఉన్న ధర్మరాజుల స్వామి గుడివద్ద గల పార్కింగ్ స్థలం. ది స్కూల్ లో పార్కింగ్ స్థలంలో మాత్రమే పార్కింగ్ చేయవలెను. వేడాం వైపు నుండి వచ్చు వాహనములు నీలకంఠేశ్వర స్వామి వద్ద ఆలయం పార్కింగ్ స్థలంలో మాత్రమే చేయవలెను. శ్రీకాళహస్తి పట్టణంలో ద్విచక్ర వాహనదారులు శ్రీకాళహస్తి గుడి దగ్గర గల రెండ మూడవ గేటు మధ్యగల పార్కింగ్ స్థలంలో రివర్ వ్యూ లాడ్జి పక్కన గల పుష్పాల మఠం వద్ద మాత్రమే పార్కింగ్ చేయ



వలెను. విఐపి, వివిఐపి వాహనములను శ్రీకాళ హస్తి గుడి దగ్గర గల ఎంజిఎం హోటల్ పక్కన గల స్వర్ణముఖి నది ఒడ్డున గల పార్కింగ్ స్థలం మూడవ నాలుగవ గేటు మధ్య గల పార్కింగ్ స్థలంలో ఎస్ ఎస్ ఆర్ హోటల్ ఎదురుగా గల ఖాళీ స్థలంలో పార్కింగ్ చేయవలెను. మహా శివరాత్రి పర్వ దిన%శీ% నుండి 26.02.2025 వ తేదీ ఉదయం 04.00 ఉదయం నుండి 01.03.2025 ఉదయం 08.00 ఉదయం వరకు ద్విచక్ర వాహనాలు తప్ప మిగిలిన అన్ని వాహనములు శ్రీకాళహస్తి పట్టణంలోనికి అనుమతించబడవు. మిగిలిన రోజులలో శ్రీకాళహస్తి పట్టణంలో మాడ వీధులలో స్వామి వారి ఊరేగింపు సమయములో ట్రాఫిక్ మళ్లించుట చేయబడును. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు-2025 సందర్భముగా వాహన రాకపోకలు పార్కింగ్ స్థలముల యందు మార్పు చేయబడినపై సూచనల మేరకు పట్టణ ప్రజల. భక్తులు శ్రీకాళహస్తి పట్టణ పోలీసు వారికి సహకరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# తలకోన శ్రీ ససిద్ధేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు

## -ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం..

**తిరుపతి బ్యూరో/యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** యర్రావారిపాలెం మండలం నెరబైలు పంచాయతీలో వెలసిన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తలకోనకు విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు ,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సిద్దేశ్వర స్వామి వారికి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం గోపూజ కార్యక్రమంలో పులివర్తి నాని దంపతులు పాల్గొన్నారు. గోపూజ అనంతరం పలమనేరు ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి,పులివర్తి నాని దంపతులు కలిసి ఆలయ సమీపంలో ఉన్న పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, పుట్ట మట్టిని తవ్వి యాగశాలకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు ముందు ఆలయ ఆగమశాస్త్రం ప్రకారం గోమాతకు గోపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది అని అర్చకులు తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ శివరాత్రికి వచ్చేటటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన దర్శనం అయ్యేవిధంగా ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోషకాహార నిర్వహణతో అధిక మామిడి దిగుబడి

## - ఉద్యానవన అధికారి శైలజ

- సిఐఎల్ ఆధ్వర్యంలో మామిడి రైతులకు అవగాహన సదస్సు.

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మామిడి చెట్లకు సరైన పద్దతిలో పోషకాహార నిర్వహణతో అధిక మామిడి పండ్ల దిగుబడి పొందవచ్చని చంద్రగిరి ఉద్యానవన విభాగాధికారిణి శైలజ చెప్పారు. నారావారిపల్లిలోని టీటీడీ కల్యాణ మండపంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం మామిడి రైతులకు అవగామన కార్యక్రమంనిర్వహించారు.

ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ, మామిడి తోటలలో నిర్వహణ పద్ధతుల గురించి తెలిపారు. మెరుగైన మామిడి దిగుబడి కోసం పోషకాహార నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు.కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ రమణ రెడ్డి మాట్లాడుతూ కోరమండల్ సంస్థ మార్కెట్ వాటా మరియు ఉత్పత్తుల గురించి వివరంగా వివరించారు. సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త నర్సిరెడ్డి ప్రసంగిస్తూ, మామిడి పంటలో "సమగ్ర పోషక నిర్వహణ"పై రైతులకు వివరించారు. మంచి దిగుబడి కొరకు నానో డి ఏ పి వాడవలసిన మోతాదు తద్వారా కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. అక్యూస్ప్రే వాడటం వలన మెరుగైన నాణ్యమైన పండ్ల దిగుమతి గురించి వివరించారు.తిరుపతి ఎంఓ మురళి మాట్లాడుతూ, సిఐఎల్ ఉత్పత్తులు/ఎరువులు మామిడి తోటలకు పూర్తి పోషకాలనుఅందిస్తాయని, ఇది అధిక మామిడి పండ్ల దిగుబడికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎరువుల లభ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త అనిల్ కుమార్ రెడ్డి, చంద్రగిరి, నారావారిపల్లి, భీమవరం తదితర ప్రాంతాలకు చెందిన మామిడి రైతులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.



# సీఎం చేతుల మీదుగా తిరుపతి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రెస్ క్లబ్ డైరీ -2025 ను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు.ఈ మేరకు ఆదివారం తిరుపతి సమీపంలోని ప్రైవేట్ కల్యాణ మండపంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహ యాదవ్ కుమారుడి పెళ్ళి వేడుకలకు హాజరైన ఆయన "ప్రెస్ క్లబ్" అధ్యక్ష కార్యదర్శులు మురళి,బాలచంద్రలతో కలిసి డైరీని ప్రారంభించారు. అనంతరం తొలి డైరీని సీఎంకు అందజేశారు.తిరుపతి ప్రెస్‌క్లబ్ సొంత భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని,అలానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకు సంబంధించిన వినతి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్,టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ వర్మ, ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లావణ్య కుమార్, సీనియర్ జర్నలిస్టులు కార్తీక్, రవి వర్మ,రాజు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు టిక్కెట్లు కేంద్రాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మహాశివరాత్రి రోజు దర్శనార్థం వచ్చే స్థానిక భక్తులుకు ముందుగా జారీ చేయు 200. టిక్కెట్ ను ఈ క్రింద తెలిపిన మూడు కౌంటర్లు లో ఆదార్‌కార్డు ఆధారంగా ఈ నెల24 ఉదయం 6. నుండి సాయంత్రం 7 గంటలు వరకు తిరిగి 25 ఉదయం గం.6 నుండి సాయంత్రం 5 గంటలు వరకు ఇస్తారని దేవస్థానం అధికారులు తెలిపారు. టికెట్ కౌంటర్స్ శ్రీకాళహస్తి పట్టణం భక్త కన్నప్ప సధన్ రామ చంద్ర సినిమహల్‌కు ఎదురుగా దేవస్థానం సత్రం దగ్గర, శ్రీ ప్రసన్న వరదరాజ స్వామి అతిథి గృహం నెహ్రూ వీధిలో, సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్ సిఆర్ఓ దేవస్థానం ఆర్చ్ గేట్ పక్కన ఇస్తారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనే స్థానిక భక్తులు ఒక టిక్కెట్ రూ.200 తో ఆధార్‌కార్డ్ జిరాక్స్ కాపీ సమర్పించి టికెట్ పొందగలరని తెలిపారు.

**కనులు విందు చేస్తున్న డెకరేషన్, లైటింగ్ షోలు :** మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వివిధ రకాల పూలు, లైటింగ్ డెకరేషన్ లతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కళకళలాడు తున్నది. దేవస్థానం మొత్తం రంగులతో పూలతో డెకరేషన్ల. అలంకరణలతో భక్తులను కనువిందు చేస్తున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21వతేదీ నుండి మార్చి 6 తేదీ వరకు జరుగుతాయి. శ్రీకాళహస్తి పట్టణం అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తున్నాయి.





# గువ కనికాపురంలో జల్లికట్టు జోరు...

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎగువ కనికాపురంలో ఆదివారం జల్లికట్టు జోరుగా కొనసాగింది. కోడెగిత్తలను అందంగా అలంకరించారు. కోడెగిత్తల కొమ్ములకు వివిధ ఆకృతులతో కూడిన చెక్క బొమ్మలను కట్టారు. కొన్ని కోడెగిత్తలకు బహుమతులను ప్రకటించారు. అల్లెను ఏర్పాటు చేపించి అల్లెకు ఇరువైపులా జనం





నిలిచి ఉండే విధంగా ఏర్పాటు చేశారు. అల్లే నుండి కోడెగిత్తలను జనం పైకి వదిలారు. కోడెగిత్తలను నిలువరించడానికి యువకులు బేజారు పడ్డారు. కోడెగిత్తల పరుగులు తాకిడికి యువకులు నిలువురించే ప్రయత్నంలో గిత్తల కిందపడి స్వల్పంగా గాయపడ్డారు. కొంతమంది కోడెగిత్తలను నిలువరించి వాటికి అమర్చిన బహుమతులను చేజిక్కించుకున్నారు. బహుమతులను అందుకున్న యువకులు కేరింతలు కొడుతూ ముందుకు సాగారు. జల్లికట్టును వీక్షించడానికి ఎగువ కనికాపురం గ్రామానికి వేలాదిమంది తరలిరావడంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది.

# రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పుదూరు రాష్ట్ర రహదారిపై మోటార్ సైకిల్ లారీ ఢీకొన్న ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ భాస్కర్ దుర్మరణం చెందాడు. భాస్కర్ కొంతకాలంగా నాయుడుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో భాస్కర్ విధులు నిర్వహించుకొని నాయుడుపేట నుండి సొంత గ్రామం ఈశ్వరవాకకు వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న నాయుడు పేట డీస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ బాబీలు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన మృతితో నాయుడుపేట పోలీస్ స్టేషన్లో విషాదఛాయలు అలుముకున్నాయి.





# ఇంటర్, పది పరీక్షల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు : కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** 2025 మార్చి 1 నుండి 20 వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ మొదటి ద్వితీయ సంవత్సరం పరీక్షలు, మార్చి 17 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ను పగడ్బందీగా నిర్వహణ కు జిల్లా యంత్రాంగం అవసరమైన అన్నీ చర్యలు చేపడుతుందని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలకు సంబందించి మొదటి, ద్వితీయ సంవత్సరాలకు 2025 మార్చి 1 వ తేదీ నుండి 20 వరకు పరీక్షల నిర్వహణ. జిల్లా మొత్తం 30,652 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని, ఇందులో మొదటి సంవత్సరానికి సంబందించి 15,482 మంది జనరల్ 13574 అండ్ ఒకేషనల్ 1,908 మంది హాజరవుతారని, ద్వితీయ సంవత్సరానికి సంబందించి 15,170 మంది జనరల్13136 అండ్ ఒకేషనల్ 2,034 విద్యార్థులు హాజరవుతారని,పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగు తుందని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడిం దని, జిల్లాలో నందు ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల వివరాలు,2024-2025 సంవత్సరముకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరపు జనరల్, ఒకేషనల్ వివరాలు మార్చి 1న శనివారం పేపర్ పరీక్ష ద్వితీయ మాద్యమం, 4వతేదీ ఇంగ్లీష్ పేపర్ -Iపరీక్ష, 6వ తేదీ మ్యాథమెటిక్స్ పేపర్ ఐఏ, వృక్షశాస్త్రం పేపర్ సివిక్స్ పేపర్ , 8వ తేదీ మ్యాథమెటిక్స్ పేపర్ -I(బి), జంతుశాస్త్రం పేపర్ -I హిస్టరీ పేపర్ -I 11వతేదీ ఫిజిక్స్ పేపర్ ఎకనామిక్స్ పేపర్ 13వ తేదీ కెమిస్ట్రీ పేపర్-Iకామర్స్ పేపర్ -I సోషియాలజీ పేపర్ -I ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్ -I 17వ తేదీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-I లాజిక్ పేపర్ -Iబ్రిడ్జ్ కోర్స్ మ్యాథమెటిక్స్ పేపర్ -I(బై.పి.సి విద్యార్థులకు మాత్రమే)19వ తేదీ మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ -I జాగ్రఫీ పేపర్-I, ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం పరీక్షల వివరాలు, మార్చి 3వ తేదీ సోమవారం పేపర్-2 పరీక్ష ద్వితీయ మాద్యమం, 5వ తేదీ ఇంగ్లీష్ పేపర్ -2 పరీక్ష, 7వతేదీ మ్యాథమెటిక్స్ పేపర్ -2(ఏ), వృక్షశాస్త్రం పేపర్-2, సివిక్స్ పేపర్-2 10వతేదీ మ్యాథమెటిక్స్ పేపర్ -2(బి), జంతు శాస్త్రం పేపర్ -2 హిస్టరీ పేపర్-2, 12వ తేదీ ఫిజిక్స్ పేపర్-2, ఎకనామిక్స్ పేపర్ -2, 15వ తేదీ కెమిస్ట్రీ పేపర్ - 2,కామర్స్ పేపర్ -2 సోసియాలజీ పేపర్ - 2, ఫైన్ఆర్ట్స్,మ్యూజిక్ పేపర్-2, 18వ తేదీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2 లాజిక్ పేపర్ -2, బ్రిడ్జ్ కోర్స్,మ్యాథమెటిక్స్ పేపర్-2 (బై. పి.సి విద్యార్థులకు మాత్రమే), 20వ తేదీ మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2 జాగ్రఫీ పేపర్ -2 పరీక్షల నిర్వహణ...

**జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణ తేదీలు :** మార్చి 17 వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదవ (ఎస్ఎస్సి) పబ్లిక్ తరగతి పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహిస్తారని, జిల్లా మొత్తం 118 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారని, జిల్లాలో 'ఎ' క్యాటగిరీ పరీక్షా కేంద్రాలు -38.'బి' క్యాటగిరీ-37,'సి' క్యాటగిరి- 43, మార్చి పది పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న రెగ్యులర్ ప్రైవేటు మొత్తం విద్యార్థులు 21,248 మందిని ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 20,954 మంది బాలురు -10802, బాలికలు -10,152 కాగా, ప్రైవేట్ విద్యార్థులు మొత్తం 294 మంది బాలురు 203, బాలికలు -9 మంది. పరీక్షలు నిర్వహించిన తేదీలు, మార్చి 17వతేదీ మొదటి భాష గ్రూప్-A, మొదటి భాష పేపర్--Iకాంపోజిట్ కోర్స్, 19న రెండవ భాష, 21వ తేదీ ఇంగ్లీష్, 22న మొదటి భాష పేపర్-2 కాంపోజిట్ కోర్స్,ఓఎస్ఎస్సి ప్రధాన భాష పేపర్-Iసంస్కృతం, అరబిక్, పార్సియన్, 24న గణితం, 26న భౌతిక శాస్త్రం, 28న జీవశాస్త్రం, 29న ఓఎస్ఎస్సి ప్రధాన భాష పేపర్-2 సంస్కృతం, అరబిక్, పార్సియన్, ఎస్ ఎస్ సి వృత్తిపరమైన కోర్సు థియరీ పరీక్షలు సమయం: ఉ.9.30గం. ల నుండి ఉ.11.30 గం. ల వరకు, మార్చి 31న, /ఏప్రిల్ 1వ తేదీ సామాజిక శాస్త్రం సోషియల్ స్టడీస్ పరీక్షలు నిర్వహణ, పది పరీక్షల నిర్వహణలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ౧18,రెవిన్యూ- 6 పోలీసు-6 వ విద్యాశాఖ- 6,7 పరీక్షా కేంద్రాలు హై సెన్సిటివ్ ఎగ్జామినేషన్ సెంటర్స్ నందు సీసీ కెమెరాలు ఏర్పాటు,ఈ ఇంటర్మీడియట్ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబందించి జిల్లాలో స్ట్రాంగ్ రూముల వద్ద, పరీక్షల కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు144 సెక్షన్ అమలు చేస్తారన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఏయిడ్ కిట్లు, ఒ ఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో వైద్య సిబ్బంది, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల్లో భాగంగా తగినంత లైటింగ్, మంచినీరు అందిస్తారని, నీటి వసతితో కూడిన మరుగుదొడ్ల సౌకర్యం, దూరప్రాంత విద్యార్థులు పరీక్షలకు సకాలంలో చేరుకొనేలా బస్సులు నడిపేలా ఆర్‌టిసి అధికారులు చర్యలు తీసుకుంటారని, పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని, ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాల తరలింపుకు సంబందించి పతిష్ట బందోబస్తు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు భయాందోళనలు లేకుండా పరీక్షలు రాయాలని,జిల్లా వ్యాప్తంగా పది, ఇంటర్ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థులు భయాందోళనలు లేకుండా పరీక్షలు రాయాలని పబ్లిక్ పరీక్షలు అంటే ఎలాంటి భయం చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ సుమిత్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ,మండల స్థాయి లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారు లందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.





## రేణిగుంట విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :**తూకివాకం సమీపంలోని ఆర్వీఆర్ కళ్యాణ మండపం నందు యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు లభించింది. అంతకు మునుపు ఆర్వీఆర్ కళ్యాణమండపం చేరుకున్న ముఖ్యమంత్రికి నరసింహ యాదవ్ దంపతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వెళ్లి నూతన వధూ వరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లూ వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం తిరుపతి ప్రెస్ క్లబ్ డైరీ 2025 ను ఆవిష్కరించారు. డీఐజీ షిమోషి బాజ్పాయ్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్,టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, ట్రైనీ ఎస్పి బొడ్డు హేమంత్, పలమనేరు, చంద్రగిరి ఎమ్మెల్యేలు అమర్నాథ్ రెడ్డి, పులివర్తి వెంకట ముని ప్రసాద్(నాని), శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికారు. అనంతరం ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లాలోని కార్యక్రమంలో పాల్గొనుటకు హెలికాప్టర్ నందు బయలుదేరి వెళ్లారు.





## టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయశాఖ సెక్రటరీ ప్రమాణ స్వీకారం

**తిరుమల, మేజర్ న్యూస్:** టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయ శాఖ సెక్రటరీ వి.వినయ్ చంద్ ఆదివారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీ వి.వినయ్ చంద్ కు శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు.



## కాణిపాకం వరసిద్ధునికి రూ.4.50 లక్షల విరాళం

ఐరాల(మేజర్‌న్యూస్: కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కి 2,50,232, రూపాయలు, గోసంరక్షణ ట్రస్టు కు 2,00,0 00రూపాయలు మొత్తం 4,50,,232 రూపాయలు ను నెల్లూరుకి చెందిన జి.శ్రీనివాసులు రెడ్డి,, ఆలయ ఎఈఓ రవీంద్ర బాబు చేతులు మీదకు నగదు రూపంలో అందజేశారు. ఈ విరాళ ధాత కుఆలయ సంప్రదాయ ప్రకారం.స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.



**మహానందీశ్వరనికి కాణిపాకం వరసిద్ధుని పట్టు వస్త్రాలు సమర్పణ**

ఐరాల మేజర్‌న్యూస్: కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం తరపున ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ దంపతులు శ్రీ మహానందీశ్వర స్వామి దేవస్థానం మహానందిలి స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను ఆదివారం ఉదయం సమర్పించారు. ఈమేరకు ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ అధికార్లు స్వామివారిని దర్శించుకుని వీరికి తీర్థప్రసాదాలు శేషవస్త్రంను మహానంది దేవస్థానం కార్యనిర్వహణధికారి శ్రీనివాసులురెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మహానంది దేవస్థానం ఏఈవో మధు సూపర్డెంట్లు శ్రీనివాస్, కాణిపాకం దేవస్థానం సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, సిబ్బంది అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం 10 నుండి 12.30 గంటల వరకు మధ్యాహ్నం 3.00 నుండి 5:30 గంటల వరకు రెండు సెషన్ల లో ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిర్వహణ జరిగింది.తిరుపతిలో నిర్వహించిన 13 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షలకు 5801 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఉదయం పేపర్ 1 పరీక్షకు 5055 మంది హాజరు కాగా 87.14 శాతంగా, మధ్యాహ్నం పేపర్ 2 పరీక్షకు 5046 మంది హాజరు కాగా 86.99 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాము. ప్రశాంత వాతావరణంలో నిర్వహించాం. పరీక్ష పూర్తయ్యేం తవరకు సిబ్బంది అందరూ అప్రమత్తతో విధులు నిర్వర్తించామన్నారు. ఏపీపిఎస్సి నిబంధనల మేరకు అన్ని విధాల పకడ్బందీ చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహించామని, అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతగా ముగిసిందని ఏస్పీ వి హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ అన్నారు.




## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు వాటర్ బాటిళ్ల విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా చెన్నై కి చెందిన శ్రీ గజలక్ష్మి బాలయ్య 6000 వాటర్ బాటిల్స్ భక్తులకు పంపిణీ చేయవలసిందిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



**టీవీ విరాళం :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు నెల్లూరు జిల్లా పూడిపర్తి గ్రామ వాస్తవ్యులు సారంగం రామచంద్రయ్య. సారంగం ప్రమీల వారు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి సుమారు లక్ష రూపాయలు విలువచేసే 55 ఇంచులు ఎల్జి ఎల్ఈడి టీవీల్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వణాధికారి టి.బాపిరెడ్డికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

## చింతల వారి పల్లిలో అగ్ని ప్రమాదం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని సోమల మండలం నెల్లి మంద పంచాయతీ చింతల వారి పల్లి గ్రామంలో శనివారం అగ్నిప్రమాదం జరిగింది అగ్ని ప్రమాదం జరుగుతున్న వార్త తెలియగానే ఫైర్ ఆఫీసు సుబ్బరాజు తమసిబ్బందితో కలిసి అక్కడ వెళ్లి మంటలు ఆర్పారు ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన బాల సుబ్రమణ్యం తండ్రి పి చంగల్ రాయప్ప కు చెందిన నివాస గృహాల మధ్య వరిగడ్డి వామి అగ్ని ప్రమాదానికి గురైంది, వరిగడ్డి వామిని నీటితో పూర్తిగా నిరోధించి చుట్టుపక్కల అగ్ని వ్యాపించకుండా నిరోధించడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదానికి కారణం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వలన ప్రమాదం జరిగినట్లు యజమాన్యం తెలిపారని. ఈ అగ్ని ప్రమాదం నందు ఆస్తి నష్టం సుమారు 15,000 రూపాయలు వరకు ఉండొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగదేవతకు విశేష పూజలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పలమనేరు రోడ్ లో గల ఓం శక్తి ఆలయం దగ్గర ఆదినారాయణ రైస్ మిల్ పక్కన గల పురాతన నాగలకట్టకు సోమవారం విశేష పూజ కార్యక్రమాలు జరుగుతాయని హిందూ బంధువులందరూ అక్కడకు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని బిజెపి నాయకులు కోరారు.



## సీఎం చంద్రబాబుకు ఎం సుబ్బయ్య స్వాగతం

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తిరుపతిలో ఘన స్వాగతం పలికారు.

## నగరిలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమావేశం



**నగరి, మేజర్ న్యూస్:** నేషనల్ చైర్మన్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు సౌత్ జోన్ చైర్మన్ భాస్కర్ ఆధ్వర్యంలో నగరిలో జరిగిన సమావేశం కు ముఖ్య అతిథిగా నేషనల్ చీఫ్ సెక్రటరీ బుల్లెట్ రవి పాల్గొన్నారు తమిళనాడు చైర్మన్ మని,రాష్ట్ర ఉపాధ్యక్షులు పూర్ణ చంద్రారెడ్డి జిల్లా కన్వీనర్ రమణ మరియు జిల్లా మీడియా సెకరెట్రి ఎల్.కోదండరామన్ నగరి సౌత్ జోన్ నాయకులతో మార్చి 09న తిరుపతి లో జరుగు మూడవ వార్షికోత్సవం గురించి చర్చించడం జరిగింది.

## ఇండ్ల వద్ద చెత్త సేకరిస్తున్న పంచాయతీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ప్రతి వీధికి వెళ్లి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించి న చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తీసుకువెళ్లి పొడి చెత్త తడి చెత్త వేరు చేసి వర్మి కంపోస్టు తయారు చేసి రైతులకు ఎరువు విక్రయిస్తారని పంచాయతీ కార్యదర్శి ఇన్చార్జి కార్యదర్శి ఇంచార్జ్ ఓపిఆర్డి నాగరత్నమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధనంజయవర్మ హరిత రాయబారులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సీ కే బాబు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రజక కులస్థుల ఆరాధ్య దైవం శ్రీ వీరభద్ర స్వామికి మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా రజక కులస్తులు తమ ఆరాధ్య దైవం శ్రీ వీరభద్ర స్వామికి మైలారు పండుగ సందర్భంగా నగరంలోని స్థానిక మిట్టూరు నందు గల గంగినేని చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితి, ఇందులో భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ వీరభద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సురేష్, వెంకటేష్, కుట్టి, సూరి, శ్రీనివాసులు, సునీల్, వినోద్, వినాయకం, సుబ్రమణ్యం పాల్గొన్నారు.





## దేశాభివృద్ధికి ప్రధాని మోదీ కృషి : బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీ 109 పోలింగ్ బూత్ శక్తి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్‌కి బాత్ మనసులో మాట కార్యక్రమాన్ని పోలింగ్ బూత్ అధ్యక్షురాలు ప్రియాంక తమ నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప విచ్చేసి వార్డు ప్రజలు, బిజెపి కార్యకర్తలతో కలిసి దూరదర్శన్ లో ప్రసారమయ్యే మన్ కీ బాత్ 119వ ప్రత్యక్ష ప్రసారా కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్వన్ గా తీసుకువెళ్లాలి అనే ఉద్దేశంతో వికసిత్ భారత్ అనే కార్యక్రమంలో చేస్తున్నటువంటి అనేక కార్యక్రమాలలో మన్ కీ బాత్ ప్రధానమంత్రి మనసులో మాట ఇప్పుడు 119వ ఎపిసోడ్ గా జరుగుతున్నది వారు క్రమం తప్పకుండా అనేక విషయాల్ని తెలియజేస్తున్నారని ఈరోజు ప్రత్యేకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అనేక రకాలైనటువంటి సేవా కార్యక్రమాలను పొందవచ్చని తెలియజేస్తున్నారు. దాంట్లో ప్రముఖంగా ఆదిలాబాద్ లో ఉన్నటువంటి ఒక టీచరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి లిపిలేని భాషల్లో లిపిని తయారు చేయడం అనే కార్యక్రమాన్ని తీసుకొస్తున్నారు. భారతదేశంలో మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం మహిళలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి మహిళసాధికారత ఎప్పుడైతే ఉంటుందో ఈ దేశం అభివృద్ధి దిశగా వెళుతుంది అని మార్చి 8వ తేదీ రాబోయే మహిళా దినోత్సవాన్ని ఒక పండుగలాగా జరుపుకోవాలని. జాతీయ క్రీడలు చత్తీస్ ఘడ్ డెహ్రాడూన్ లో ఓపెన్ చేసినప్పుడు నరేంద్ర మోడీ పాల్గొని అనేక సూచనలు చేసి అక్కడ జాతీయ క్రీడల్లో మూడు నేషనల్ రికార్డ్స్ కొత్తవి క్రియేట్ చేయడం యువత అనేక విధాలుగా అనేక రంగాలలో ముందుకు రావడం జాతీయ క్రీడల్లో ఏడవ స్థానాన్ని పొందడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా సేవా కేంద్రం ప్రారంభం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎంబిటి రోడ్డు నందు బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా వినియోగదారుల సేవా కేంద్రాన్ని ఆదివారం ఎక్స్ సర్వీస్ మెన్ బడాల సుబ్రమణ్యం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు బ్యాంక్ అకౌంట్, గోల్డ్ లోన్ పర్సనల్ లోన్, బిజినెస్ లోన్లనుతమ సేవ కేంద్రం ద్వారా ఖాతాదారులకు సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్ మెన్, విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు మాట్లాడుతూ 18-70 సంవత్సరాలోపల గలవారు ప్రతి సంవత్సరం రూ.20లు తమ అకౌంట్ నుండి ఇన్సూరెన్స్ కడితే ఏదైనా ప్రమాదం జరిగి మరణించిన, సహజ మరణం చెందిన నామినీకి రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ అమౌంట్ వస్తుందన్నారు. అలాగే 50 సంవత్సరాలు లోపల వారు 432 తమ అకౌంట్ నుండి ఇన్సూరెన్స్ అమౌంట్‌గా కడితే రెండు లక్షల వరకు ప్రమాదం జరిగి మరణించిన, సహజమరణమైన నామినికి అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క ఖాతాదారులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగరాజునాయక్ వేణుగోపాలు రాజారెడ్డి ఎస్‌వి బాబు హనుమంతప్ప సుధాకర్‌రెడ్డి హరి మొదలి నాగరాజరెడ్డి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ పదవి బీసీలకు కేటాయించాలి

**– కాణిపాకం మాజీ సర్పంచ్ గోపినాథన్ విజ్ఞప్తి**



**ఐరాల మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ పదవిని కాణిపాకం ఆలయ ఉభయదార్లు కమిటీలో వెనుకబడిన తరగతుల బి సి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని కాణిపాకం మాజీ సర్పంచ్, కాణిపాకం ఆలయ ఉభయ దార్లు కమిటీ ఉపాధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ ముగ్గురు కలిసి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. అందు లో భాగంగానే కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధివినాయక ఆల యంను పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పర్య వేక్షణలో మాస్టర్ ప్లాన్ ద్వారా అంచులు అంచులుగా అభివృద్ధి చేస్తు న్నారు. కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయానికి ఇ 14 గ్రామాలో బిసి కులానికి చెందినవారు 65 శాతం మంది ఉన్నారు. ఇంతవరకు కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ పదవిని ఇప్పటి వరకు ఇవ్వలేదు. కాబట్టి ఈ ప్రభుత్వంలో నైనా బి సి కులానికి చెందిన ఉభయదార్లు కు కేటాయించాలని ఎమ్మెల్యే రాజకీయ పార్టీలకు అతీతంగా పైన తెలిపిన ముగ్గురు దయవుంచి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ పదవి బిసి కులానికి ఇప్పించే దానికి ముఖ్య కారకులైన,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బి సి కులానికి చెందిన సి ఆర్ రాజన్ వంటి వారు ప్రభుత్వం తీసుకొని వెళ్లి బిసి కులానికి చైర్మెన్ పదవి ఇప్పించాలని కాణిపాకం మాజీ సర్పంచ్, ఉభయ దారుల కమిటీ ఉపాధ్యక్షులు ఎల్ గోపీనాథన్ తోపాటు పలువురు బిసి ఉభయ దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా వెంకటేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ జన్మదిన వేడుకలు జిల్లా తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నగరంలోని స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయం నందు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్,జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జై చంద్రబాబు నాయుడు, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మెంబర్ విజయ్ కుమార్, జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొల్లు సుబ్బు, కొల్లు ఉపేంద్ర, యువరాజ్ నాయుడు, బాలు మురళి, మణికంఠ,ఏఎన్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పూతలపట్టు నియోజకవర్గంలో పోటీ పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

**– రాష్ట్ర ముఖ్యమంత్రికి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వినతి**

**ఐరాల మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నిరుద్యోగుల కోసమని ఉద్యోగ ప్రకటనలు విడుదలవుతున్నాయి. కానీ పేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన తెలివైన విద్యార్థులు, నిరుద్యోగులు, కోచింగ్ సెంటర్లకు వెళ్లి లక్షల ఐదు రూపాయలు చెల్లించి కోచింగ్ తీసుకోలేక, విలువైన మేధస్సు, తెలివితేటలు ఉన్నప్పటికీ కూడా ఉన్నప్పటికీ కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వీళ్ళందరి కోసం పూతలపట్టు నియోజకవర్గంలో ఐరాల గాని బంగారు పాల్యం లేక తవణంపల్లిలో జిల్లా స్థాయి పోటీ పరీక్షల నిర్వహణ కేంద్రాన్ని, ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్‌ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని రేణిగుంట ఎయిర్పోర్ట్లో కలిసి విన్నవించడం జరిగింది. బ్యాంకింగ్, గ్రూప్ -1, గ్రూప్ -2, రైల్వే ఇతర పోటీ పరీక్షలకు తయారవ్వాలంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరుపేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్,డిల్లి, కు వెళ్లి లక్షలాది రూపాయలు, డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అప్పులు చేసి కోచింగ్లకు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. కావున సామాన్య, మధ్యతరగతి, పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థుల యొక్క సౌకర్యార్థం పూతలపట్టు నియోజకవర్గంలో జిల్లాస్థాయి పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు డాక్టర్ పి సప్తగిరి ప్రసాద్ రాష్ట్ర అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ తెలిపారు. నావిజ్ఞప్తిని సీఎం సానుకూలంగా స్పందించారని సప్తగిరి ప్రసాద్ తెలిపారు.

## సీఎం చంద్రబాబును కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయం నందు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.యం థామస్ సన్మానించారు.

## బీసీలకు రాజ్యాధికారం కల్పించాలి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** 139 కులాలు పైగా ఉన్న బీసీలను రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప, ఆర్థికంగా రాజకీయంగా ఎదగనీయడం లేదని, బీసీలకు రాజ్యాధికారం కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావు యాదవ్ అన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు పెంచాలని బీసీల సంక్షేమం కొరకు ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం పదవుల నియామకం ప్రకటించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాజేష్ యాదవ్, జిల్లా జనరల్ సెక్రటరీగా రాజేష్ ఆచారి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులుగా సావిత్రమ్మ, కార్యదర్శిగా విజయలక్ష్మి లను నియామకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వెంకట్రావు, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ గాడ్గే బాబా150 జయంతి



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** గార్గే బాబా ఆదర్శనీయులని ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని జాతీయ బిసి సంక్షేమ సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం పేర్కొన్నారు. ఆదివారం గార్గే బాబా 150వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ గాడ్గే బాబా భారతీయుడు, నిరక్షరాస్యుడు, సాధువు అని అన్నారు ఆయన సంఘసంస్కరణ, ఆధ్యాత్మిక చైతన్యం, స్వచ్ఛత ఉద్యమం, కుల నిర్మూలన, విద్యాదానం పోరాటం చేశారన్నారు. ముఖ్యంగా అట్టడుగు వర్గానికి చెందిన రజక కుటుంబంలో పుట్టిన ఒక సంఘసంస్కర్త అన్నారు.ఆయన జీవితంలో విద్య, ఆధ్యాత్మిక చైతన్యం, వాటితో పాటు కుల నిర్మూలన కోసం అనేక సంస్కరణలు చేపట్టిన ఒక మహోన్నతమైన వ్యక్తి సంత్ గాడ్గే బాబా అని అన్నారు.ఆ మహనీయులు అందరికీ ఆదర్శనీయులని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని రజకులందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు రవిరాజు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సిరిమా వెంకటేష్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సి.వి.ప్రతాప్, వడ్డెర సంఘం నాయకులు హరి, రుద్రయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సాయిరాం ఆచారి, రజక సంఘం నాయకులు, ఈశ్వర్, హరి ప్రసాద్, సూరిబాబు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా విక్రేత అరెస్టు : 20 లీటర్ల సారా స్వాధీనం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి 20 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ చిన్నాగునపల్లిలో ఆదివారం ఉదయం కార్డెన్ సర్చ్ నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో అమాస నాగరాజా అనే వ్యక్తికి చెందిన నిర్మాణంలో ఉన్న ఇంటి వెనుక బంగి రాజప్ప నాటు సారా విగ్రహిస్తుండగా అతని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి అతని నుంచి సుమారు 20 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగు దిగువపల్లి పంచాయతీ పక్షిరాజుపురంలో నాటు సారా కలిగిన వ్యక్తి పై కేసు నమోదు చేసి అతని నుంచి 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు... జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని దిగువపల్లి పంచాయతీ పక్షిరాజుపురంలో దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన నక్కల అంజి పొలంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో నాటు సారా తయారుచేసి అమ్మేందుకు సిద్ధంగా ఉంచినందున అతనిపై కేసు నమోదు చేసి 4 లీటర్ల నాటు సారాను స్వాధీన పరచుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు ఈ దాడుల్లో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర దిశగా అడుగులు వేద్దాం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర దిశగా అడుగులు వేద్దామని ఈవో ఆర్ డి కృష్ణవేణి గారు అన్నారు ఆదివారం మండలంలోని దిగువపల్లి పంచాయతీ గ్రామాల్లో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు మండల వ్యాప్తంగా అన్ని పంచాయితీలలోనూ ఈ కార్యక్రమం జరుగుతున్నట్లు ఆమె అన్నారు ప్రతి ఇంట చెత్త సేకరణ ద్వారా ఊరంతా పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చును అన్నారు ప్రతి ఒక్కరు స్వచ్ఛ ఆంధ్రకు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శి పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి



దుప్పాల వెంకటరమణ ఆదివారం విచ్చేశారు. వారిని ప్రోటోకాల్ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు వేద పండితులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ బడ్జెట్లో బీసీలకు సముచిత న్యాయం చేయండి

**- ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం నేతల డిమాండ్**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** నేటి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించి విడుదల చేయనున్న బడ్జెట్ నందు బీసీలకు సముచితమైన బడ్జెట్ ను కేటాయించి బీసీల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి సుగుణవతి దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి హేమావతి లు కోరారు తిరుపతి నందు గల రెడ్డి భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ ప్రధాన కార్యదర్శి సుగుణవతి యాదవ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర ఇంచార్జ్ మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ, జాతీయ సెక్రెటరీ జనరల్ ఆదిశేషు, దక్షిణాది రాష్ట్రాలు ఇంచార్జ్ పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముగం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమవతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం నందు ముఖ్య అతిథులు మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ మండల నియోజకవర్గ పార్లమెంట్ కమిటీలు వెంటనే నియమించాలని తీర్మానించామని, నేటి నుండి జరుగు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ వర్గాలకు బడ్జెట్ కేటాయింపుల్లో జనాభా తమషా ప్రకారం బడ్జెట్లో నిధులను కేటాయించాలని అలాగే 25 పార్లమెంటులలో బహిరంగ సభలు, మూడు ప్రాంతీయ మహాసభలు, ఏప్రిల్ చివరివారము లక్ష మందితో విజయవాడలో రాష్ట్ర మహాసభ నిర్వహించాలని తీర్మానించారు వీటితోపాటు సంక్షేమ వసతి గృహాలలో బీసీ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచాలని అలాగే వసతి గృహాలలో వసతులు కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాలకు ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బీసీ సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిటీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ తరహాలో ఆంధ్ర రాష్ట్రంలో కూడా జనాభా లెక్కల సేకరణ సత్వరం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని, త్వరలోనే రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరపున ఒక ప్రతినిధి బృందం సీఎంని కలసి అపరిష్కృత సమస్యల పైన వినతిపత్రం సమర్పించాలని తీర్మానించి ఆ మేరకు డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు మరో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో చిత్తూరు తిరుపతి జిల్లాల బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ప్రజలకు అండగా ఉండండి.. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

**- ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కుప్పం పార్టీ శ్రేణులకు పుగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి పిలుపు**



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పంలో వైసీపీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క వైసీపీ నేత, కార్యకర్త కృషి చేయాలని పుంగనూరు ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి పిలుపునిచ్చినట్లు కుప్పం మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అన్ని వర్గాలతో కలిసి ముందుకు సాగాలని.. పార్టీ గురించి భయపడాల్సిన అవసరం లేదని... ప్రతిపక్షంలో ఉన్నామని నిరాశ చెందవద్దని... మనకు 46 శాతం ఓటింగ్ వచ్చిందని అన్నారని తెలిపారు. కుప్పం ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పెద్దిరెడ్డి సూచించారని తెలిపారు.కుప్పం ప్రజల తరపున పోరాటం చేయాలని... జగన్ ను మళ్లీ సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారని తెలిపారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో 24వ వార్షికోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో 24 వ వార్షికోత్సవం (నాగాస్త్ర -2కె 25) ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జబర్దస్త్ కామెడీ షో ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న, తెలుగు సినిమా నటుడు, స్క్రిప్ట్ రైటర్, జబర్దస్త్ కమెడియన్స్ హైపర్ ఆది, ఆటో రాంప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని కాలేజీ మ్యాగజైన్ ను ఆవిష్కరించారు.వీరు విద్యార్థులతో కలసి సినీ కామెడీ తో ను పంచ్ డైలాగ్స్ తోను అలరించారు. హైపర్ ఆది తనదయిన శైలిలో మాట్లాడుతూ ఇంతటి ఆహ్లాదకంమైన వాతావరణములోగల కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో విద్యను అభ్యసించడం విద్యార్థులు చేసుకొన్నా అదృష్టమని తెలిపారు. విద్యార్థులతో తన సినీ జీవిత విషయాలను పంచుకొన్నారు. బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బి.సి నాగరాజ్ మాట్లాడుతూ దేశానికి అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్రతిభావంతులయిన విద్యార్థులను తీర్చిదిద్దుతూ కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ బోధన, పరిశోధనలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంతరించుకొని ఈ రోజు 24 వ వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కూడలిలోని కుప్పం మారుమూల ప్రాంతం లో 2001 ప్రారంభించబడిన కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ న్యాక్ ఏ గ్రేడ్ మరియు అటానమస్ హోదాను సాధించి ఉన్నత విద్యారంగములో జాతీయ స్థాయిలో ఉత్తమ విద్యాసంస్థగా గుర్తింపును పొందిందని, విద్యార్థులు కళాశాల లోని వసతులను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మెరుగు పరచుకొని మంచి భవిషతుకు ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. కళాశాల వైస్ చైర్మన్ డా .ఎన్.సునీల్ రాజ్ మాట్లాడుతూ విద్యారంగములో ఆధునిక సాంకేతికను గరిష్టంగా వినియోగిస్తూ చక్కటి మౌలిక సదుపాయాలతో అపారమయిన అనుభవం గడించిన అధ్యాపక బృందంతో పరిశ్రమల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ తదనుగుణముగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ముందడుగు వేస్తున్నదని,ప్లేసెమెంట్ ల విషయములోను ప్రపంచములోని అతిపెద్ద బహుళార్థసాధక కంపెనీ(ఎమ్ ఎన్ సి) లలో ఆకర్షణీయమయిన ప్యాకేజీలను విద్యార్థులు అందుకునేలా తీర్చిదిద్దుతుంది అన్నారు .కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ టాప్ రిక్రూటర్స్ లను ఆకర్షిస్తూ విద్యారంగానికి పరిపూర్ణతను అందిస్తూ బోధనలో 24 వ మైలురాయిని సాధించినందుకు ఆనందంగా ఉన్నదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సుధాకరబాబు కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భం గా కళాశాల లో బోధన, బోధనేతర రంగాలలో విశేష ప్రతిభకనబరచిన సిబ్బందిని విద్యాసంస్థల అధినేత బి.సి నాగరాజ్ ,చైర్ పర్సన్ ఎన్. శాంత నాగరాజ్ , వైస్ - ఛైర్మన్ డా.ఎన్. సునీల్ రాజ్ , సీఈఓ ఎన్. సాగర్ రాజ్ సన్మానించడం జరిగింది. అకాడమిక్ టాపర్స్ కు జబర్దస్త్ కమెడియన్ హైపర్ ఆది చేతుల మీదుగా నగదు పురస్కారం ఇవ్వడం జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరిగింది అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.






## కోదండరామస్వామివారి అలంకారంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి కటాక్షం




**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరోరోజైన ఆదివారం ఉదయం 8గంటలకు స్వామి వారిని వాహన మండపమునకు తీసుకువచ్చి కోదండ రామ స్వామి అలంకరణ గావించి హనుమంతు వాహనముపై అధిష్టింపజేసి గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం నాలుగు మాడ వీధుల్లో కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారు త్రేతా యుగంలో శ్రీరాముడై అవతరించాడు. ఈ ఉత్సవంలో హనుమంతు వాహనాన్ని అధిష్టించిన కల్యాణవేంకటరాముడిని దర్శించడం వల్ల భోగమోక్షాలు, జ్ఞానవిజ్ఞానాలు, అభయా రోగ్యాలు కలుగుతాయని అర్చకులు వివరించారు. మధ్యాహ్నం 2 నుండి 3గంటల వరకు కల్యాణమండపంలో వసంతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.




## స్వర్ణరథంపై ఊరేగిన కల్యాణ శ్రీనివాసుడు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు స్వర్ణరథోత్సవం కన్నులపండుగగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ధగధగ మెరిసిపోతున్న స్వర్ణరథాన్ని అధిరోహించి భక్తులనఅనుగ్రహించారు. వాహనసేవ ముందు గజ రాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వర్ణ రథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో బంగారు, మణులు, సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్త ధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం.వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా అనంతాళ్వారు 971వ అవతారోత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవైష్ణవ భక్తాగ్రేసరుడు, ఆళ్వారులలో ప్రముఖుడైన అనంతాళ్వారు 971వ అవతారోత్సవం తిరుమలలోని అనంతాళ్వార్‌తోటలో (పురశైవారితోట) ఆదివారం ఘనంగా జరిగింది. అనంతళ్వారు వంశీకులు "నాలాయిర దివ్యప్రబంధ గోష్ఠిగానం" నిర్వహించారు. తిరుమల పెద్దజీయర్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ద్వారా 108 వైష్ణవ దివ్యదేశాల నుండి ప్రముఖులను ఆహ్వానించి తమ ఉపన్యాసాల ద్వార అనంతాళ్వార్ వైభవాన్ని అత్యంత అద్భుతంగా తెలియజేస్తున్నారన్నారు. అనంతాళ్వారు వంశీకులు గత కొన్ని దశాబ్దాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడం ముదావహమన్నారు. అనంతరం తిరుమల చిన్నజీయర్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ అనంతాళ్వార్ రామానుజాచార్యుల వారికి ప్రథమ శిష్యుడిగా చేరి వేంకటేశ్వర స్వామికి పుష్పకైంకర్యం కోసం తిరుమలకు విచ్చేశారన్నారు. ఆ కాలంలో ఆయన తిరుమలకు వచ్చి శ్రీవారి పుష్కరిణీ తవ్వి పుష్ప కైంకర్యం ప్రారంభించారన్నారు. అందుకే తిరుమలకు పుష్ప మఠం అని తిరుమలకు పేరు వచ్చిందని ఆనంతాళ్వార్ జీవిత వైశిష్ట్యం గురించి వివరించారు. వేంకటాచల ఇతిహాసమాల, రామానుజులవారి తిరుమల యాత్ర, స్వామి పుష్కరిణి వైభవం, శ్రీ రామాయణ కాలక్షేపం, తిరుమలనంబి - తన్నీరముదు ఉత్సవం, మూలవర్ల తిరుమంజనం- తిరునామం, తిరుమలలో రామానుజ సన్నిధి ప్రతిష్ట, సహస్రనామార్చన వైభవం, తిరుమలలో జీయర్ మఠం స్థాపన, శ్రీవారి సుప్రభాతం-ఏకాంత సేవ, తిరుమలలో దివ్యప్రబంధ క్రమం, తిరుమలలో పుణ్య తీర్థాలు తదితర అంశాలపై వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పండితులు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనంద తీర్థాచార్యులు, అనంతాళ్వార్ వంశస్తులు వేంకట కృష్ణ స్వామి, భరద్వాజస్వామి పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి సాదర స్వాగతం



(మొదటిపేజీ తరువాయి)

భాను ప్రకాష్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. విమానాశ్రయం వెలుపల ముఖ్యమంత్రి ప్రజలకు, అభిమానులకు అభివాదం చేసి అర్జీలు స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి ఆర్వీఆర్ కళ్యాణమండపంకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు తరువాత తిరుపతి ప్రెస్‌క్లబ్ డైరీని ఆవిష్కరించి తిరిగి రేణిగుంట విమానాశ్రయంకి బయలుదేరి వెళ్లారు.




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |



## మొక్కలను పెంచుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో క్రై సంస్థ బెంగళూరు. ఆధ్వర్యంలో బ్రాడ్ కామ్ వారి ఆర్థిక సహకారంతో శ్రీకాళహస్తి మండలం ముచ్చువోలు జడ్పీ హైస్కూల్. ఓబులయ్య పల్లి జడ్పీ హైస్కూల్‌లో ఎర్రమరెడ్డిపల్లి, ఎల్లంపల్లి గ్రామాలలో మూడు రోజులపాటు నాగేశ్వరరావు కళాబృందం వారిచే కళాజాత కార్యక్రమం నిర్వహించ డమైనది. పాటల ద్వారా నాటికల ద్వారా పర్యావరణ పరిరక్షణ గురించి మొక్కలు పెంచడం వల్ల కలిగే ఉపయోగాల గురించి కాలుష్య నివారణ గురించి ప్రకృతి వనరుల గురించి వర్షపు నీటిని వృధా చేయకుండా నిల్వ చేసుకునే విధానం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బాల్య వివాహాల గురించి వాటి వల్ల జరిగే అనర్ధాలు గురించి పాటల ద్వారా నాటికల ద్వారా అవగాహన కల్పించి బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే విధంగా ఈ కళాబృందం వారిచే ప్రజలను చైతన్యపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు ఎస్ఎంసి కమిటీ ఛార్మెన్స్, పంచాయతీ సర్పంచులు, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, ప్రగతి సంస్థ సిబ్బంది ప్రభాకర్ రామచంద్ర. గ్రామస్తులు పిల్లలు పెద్దలు పాల్గొనడం జరిగింది.

## జైన్ సంఘం ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లుకు ఎంపిక



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** జైన్ సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పేదల కంటి ఆపరేషన్లకు తమ వంతు ఆర్థిక సహాయం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు సుభాష్ జైన్ తెలిపారు. ఆదివారం అద హాస్పిటల్ డాక్టర్ల ద్వారా 161 మందిని పరీక్షించి 68 మందిని ఆపరేషన్ కు ఎంపిక చే సామని ఆయన తెలిపారు. గత 2004 నుండి 20 సంవత్సరాలుగా కంటి ఆపరేషన్లకు సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. పేదలకు కంటిచూపు ఇవ్వడమే మా చిన్న ప్రయత్నం అని మా లక్ష్యం అని సుభాష్ జైన్ పేర్కొన్నారు. అరవింద్ హాస్పిటల్ ద్వారా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నామని వారికి రాను పోను ఉచిత బస్సు వారికి భోజ వసతి అలాగే ఖర్చులు మొత్తం కూడా జైన్ సంఘం భరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ చంద్ జైన్ సాగర్ జైన్ లలిత్ జెన్ జ్యోతి డాక్టర్ల బృందం పాల్గొన్నారు.

## తంగమేశ్వరాలయంలో అభిషేకం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కర్ణి వద్ద వెలసిన తం గమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేద పండితులు మంత్రోచ్చారి నడుమ వైభవంగా హోమ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లిలో వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఆదివారం స్థానికంగా శ్రీ వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారు వైద్య సేవలు అందించారు ముఖ్యంగా గుండె జబ్బు కాళ్లు కీళ్ల నొప్పులకు ఎముకల బలహీనతకు పరీక్షలు చేశారు. పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండె జబ్బు వ్యాధి పరీక్షలలో ముఖ్యమైన ఈసీజీ ఎకో వంటి పరీక్షలను ఉచితంగా చేశారు వైదేహి వైద్య శిబిరంలో 250 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకుని ఉచితంగా మందులు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి వినాయక యువజన సంఘం వైదేహి ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణలో ఆస్టర్ నారాయణాద్రి ఎప్పుడూ ముందుంటుంది

### -సిఓఓ డాక్టర్ శ్రీధర్ ముని






**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణలో ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ ఎప్పుడు ముందుంటుందని హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్. శ్రీధర్ ముని,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి తెలిపారు.ఆదివారం ప్రెస్ క్లబ్ సభ్యులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆస్టర్ నారాయణాద్రి వారిచే మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో 224 మంది జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా తినకముందు షుగర్,తిన్న తర్వాత షుగర్,థైరాయిడ్,కొలస్ట్రాలు,ఈసీజీ,పిఎఫ్టి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు అనుక్షణం వార్తల సేకరణలో విలీనమై ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకుని జర్నలిస్టు మిత్రులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ టైం కి తినాలని,తగినంత నిద్ర తప్పక కలిగి ఉండాలని సూచించారు.డాక్టర్ సుమంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో నడక తప్పక అలవర్చుకోవాలన్నారు.నడక వలన గుండెపోటుతో పాటు షుగర్,బిపి లాంటి దీర్ఘకాలిక వ్యాధులను కూడా అరికట్టవచ్చని ఆయన తెలిపారు.అంతేకాక మంచి పౌష్టిక ఆహారం కోవాలని,అందులో ఆకుకూరలు ఎక్కువగా ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు.అనంతరం డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రిలో జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.వారి ఆరోగ్య రక్షణలో భాగంగా ప్రెస్ క్లబ్ కార్య వర్గం అడిగిన వెంటనే మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని,ముందు ముందు మరింత గొప్పగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.తమ ఆసుపత్రిలో రాయలసీమలో ఎక్కడా లేనివిధంగా ఎంతో అదునాతన టెక్నాలజీతో వైద్య సదుపాయాలను తీసుకురావడం జరిగిందన్నారు.మొన్నటికి మొన్న 18 నెలల్లో 100 శాతం విజయవంతంగా 500 గుండె బైపాస్ సర్జరీలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఇందులో ఎక్కువ శాతం శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా నిర్వహించామని చెప్పడానికి ఆనందిస్తున్నామన్నారు.పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని ఆయన తెలియజేశారు.ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మురళీ,బాలచంద్ర మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులు,వారి కుటుంబ సభ్యుల సంక్షేమ ధ్యేయంగా కమిటీ పని చేస్తుందన్నారు.అందులో భాగంగానే ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులచే మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అడిగిన వెంటనే ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం మెగా వైద్య శిబిరం నిర్వహించినందుకు ఆస్టల్ నారాయణద్రి వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ రెడ్డి, పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రీతమ్,గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిష, జనరల్ మెడిసిన్ డాక్టర్ సాయిరాం తేజ,అసిస్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కార్తీక్,అసిస్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మధు,ఫిజియోతెరపిస్ట్ డాక్టర్ యశోద్, ఆస్టల్ వాలంటీర్ హెడ్ ఆనంద్,ఆస్టర్ వాలంటరీ ఎగ్జిక్యూటివ్ మౌళి, పవన్, బ్రాండింగ్ రమేష్, నర్సింగ్ సిబ్బంది, ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ విజయ్, మాధవ్, ఈసీ మెంబర్లు పరంధామ,జయశంకర్,సీనియర్ జర్నలిస్టులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆశా కార్మికులకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి




**నగరి, మేజర్ న్యూస్:** ఏఎన్ఎం (నర్సింగ్ కోర్స్) పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎంలుగా అవకాశం కల్పించాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందామరై డిమాండ్ ఆశ వర్కర్స్ నగరి నియోజకవర్గ ముఖ్యుల సమావేశము స్థానిక కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ ఐ టి సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇప్పుడు జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్మికులకు జీతాలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య కుటుంబ శాఖ లో మాత శిశు సంరక్షణ పథకం కింద గత 18 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పనిచేయుచున్నారు. ప్రభుత్వాలు మారుతున్న ఆశా కార్మికుల తలరాత మారలేదు అనేక సందర్భాల్లో వేతనాలు పెంచమని అడిగిన ప్రభుత్వాలు స్పందించలేదు. గత సంవత్సరం ఆశా కార్మికుల సమస్యల పైన జాయింట్ కమిషనర్‌తో కార్మిక సంఘాలతో చర్చలు జరిపి ఆశా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఆశల అనేక యాప్లతో పని భారంతో అల్లాడుతున్న మని చెప్పినందుకు యాప్ల తగ్గిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని. ఏఎన్ఎంగా నర్స్ ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలను ఏఎన్ఎంలుగా తీసుకోవాలని డిమాండ్ ఇవ్వడం జరిగింది కమిషనర్ సనుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు పరిష్కార మార్గాలు చూపలేదు లెప్రసీ టీబిలకు అలవెన్స్ ఇవ్వాలని ఆశాలు రాసే రికార్డులను ప్రభుత్వమే అందించాలని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు ఈ బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోకపోతే చలో విజయవాడ కూడా పిలుపుటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. ఆశా కార్యకర్తలు వేతనాలు పెంచుకోవడానికి ఉద్యోగ భద్రతకు పని భారాన్ని తగ్గించుకోవడానికి చేయి పోరాటానికి ఏఐటియుసి ముందుంటానని అన్నారు. వైద్య రంగంలో పనిచేసే అందరితోపాటు ఆశాలు కూడా వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పై సమస్యలను సానుకూలంగా స్పందించగా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తు పోరాటాలకు ఆశాలు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత నాయకులు షీభా రూప పుష్ప గౌరీ పవిత్ర భువన లక్ష్మి మోహన రేవతి నగరి నింద్ర విజయపురం పిహెచ్సి ఆశ నాయకులు పాల్గొన్నారు.

## షేక్ జంలేష పెళ్లి వేడుకలు బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తి పట్టణం 16 వవార్డు మైనారిటీ నాయకులు షేక్ అబ్బాస్ సోదరుడు షేక్ జంలేష్ వివాహ శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను బొజ్జల బృందమ్మ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

